దళారులను నమ్మి మోసపోవొద్దు

- మంత్రి జూపల్లి కృష్ణారావు

కొనుగోలు కేంద్రం వద్ద మాట్లాడుతున్న మంత్రి

పెద్దకొత్తపల్లి, నవంబర్ 24 : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని మంత్రి జూపల్లి కృష్ణారావు రైతులకు సూచించారు. ఆదివారం మండలంలోని సాతాపూర్, జొన్నలబొగుడ, చంద్రకల్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేం ద్రాలను ప్రారంభించారు. ఈ సం దర్భంగా మాట్లాడుతూ ఆరుగాలం పండించిన పంటలను విక్రయించే ముందుగా దళారులను నమ్మి మోసపోవొద్దని రైతులకు చెప్పారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి రసీదు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యల్లేకుండా చూడాలి

- ఎమ్మెల్యే వంశీకృష్ణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేటటౌన్/అమ్రాబాద్/బల్మూరు, నవంబర్ 24 : అచ్చంపేట నియోజకవర్గంలో మిషన్ భగీరథ తాగునీరు సమస్యలేకుండా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ అధికారులతో సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గానికి మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీరు అన్ని గ్రామాల్లో ఎటువంటి సమస్యలు లేకుండా సరఫరా చేయాలని సూచించారు. మిషన్ భగీరథ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా పట్టణంలో ఆయా కాలనీలకు నీటి సరఫరా చేయాలని, లీకేజీలు పైప్‌లైన్ల మరమ్మతులు మొదలైన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అమ్రాబాద్ మండలం ఈదులబావి గ్రామంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రాథమిక పాఠశాల ప్రహరీగోడ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం ఆయా గ్రామాల్లో పలువురు బాధితులను పరామర్శించారు. బల్మూరు మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ నిధులతో బోరును వేయించారు. దవాఖానలో నీటి ఎద్దడి ఉండడంతో గ్రామస్తుల కోరిక మేరకు బోరును వేయించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు, కౌన్సిలర్లు వెంకటేశ్, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు రఘురాం, ఖాదర్, శేఖర్, నాయకులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

- ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి

ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డిని సన్మానిస్తున్న బ్రాహ్మణ సంఘం నేతలు

తాడూరు, నవంబర్ 24 : బ్రాహ్మణులకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందే విధంగా చేయడంతోపాటు వారి అభివృద్ధికి సహాయ సహకారాలందిస్తానని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఐతోల్ రామాలయంలో తాలూకా స్థాయి బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యేను బ్రాహ్మణులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, రాంరెడ్డి, అర్చకుడు హరికృష్ణ పాల్గొన్నారు.

96 శాతం సర్వే పూర్తి

- పకడ్బందీగా డేటా ఎంట్రీ
- కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, నవంబర్ 24: జిల్లాలో 96 శాతం సర్వే పూర్తి అయిందని, పకడ్బందీగా డేటా ఎంట్రీ నిర్వహిస్తామని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. ఆదివారం ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సమగ్ర కుటుంబ సర్వేపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రికి కలెక్టర్ జిల్లాకు సంబంధించిన పలు విషయాలను వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంకు కలెక్టర్ వివరిస్తూ జిల్లాలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే 96 శాతం పూర్తయ్యిందని వెల్లడించారు. సర్వేలో జిల్లాలో మొత్తం 2,50,596 నివాసాలు గుర్తించగా శనివారం వరకు 2,39,321 నివాసాల్లో సర్వే పూర్తి చేసినట్లు వెల్లడించారు. రెండు రోజుల్లో వంద శాతం సర్వేను పూర్తి చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. సర్వే పూర్తయిన కుటుంబాలకు సంబంధించిన వివరాలను కంప్యూటరీకరణ ప్రక్రియను సజావుగా సాగేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. సర్వే వివరాలు కంప్యూటరీకరణలో డేటా నమోదులో తప్పులు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని, డేటా ఎంట్రీ వివరాల నమోదును త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న గురుకుల పాఠశాలలు, వసతి గృహలకు ప్రతి వసతి గృహానికి, గురుకులానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించడం జరుగుతుందని, ప్రత్యేకాధికారి ఆధ్వర్యంలోనే విద్యార్థులకు కావాల్సిన సదుపాయాలతోపాటు మెనూ ప్రకారం భోజనం అందించడం, అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.

వీసీలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్

సర్వే డేటా ఎంట్రీ కీలకం

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చివరి దశకు చేరుకుంటుందని, సర్వే డేటా ఎంట్రీ చాలా కీలకమైందని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం ఆయన జార్ఖండ్ రాజధాని రాంచి నుంచి సమగ్ర కుటుంబ సర్వేపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం సర్వే అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందన్నారు. సర్వే దశలో పట్టణ ప్రాంతాల్లో డోర్‌లాక్, ఇంటి వద్ద అందుబాటులో లేకపోవడం వంటి కొన్ని సమస్యలు తలెత్తేవి కాబట్టి వారికి ఫోన్‌కాల్ చేసి సర్వే గురించి తెలియజేయడం ద్వారా ఆ వివరాలను క్రమ బద్ధీకరించుకోవాలని ఆదేశించారు. కొన్ని వసతి గృహల్లో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఫుడ్ పాయిజన్ కేసులు నమోదవుతున్నాయని, ఈ పాఠశాలలో ఆహారం, పరిశుభ్రతపై ప్రధానంగా సీఎం యావత్ క్యాబినెట్ ప్రత్యేక దృష్టి సారించిందని, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వీసీలో అదనపు కలెక్టర్ దేవసహాయం పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

పెద్దకొత్తపల్లి : సమగ్ర కుటుంబ నమోదు ప్రక్రియను తనిఖీ చేస్తున్న ఆర్డీవో

పెద్దకొత్తపల్లి/కోడేరు, నవంబర్ 24 : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర సర్వే వివరాలను జాగ్రత్తగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్ అన్నారు. ఆదివారం పెద్దకొత్తపల్లి మండల కేం ద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమగ్ర కుటుంబ సర్వే వివరాల నమోదు ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి తప్పులు లేకుండా జాగ్రత్తగా వ్యవరించాలని సూచించారు. కోడేరు మండల కేంద్రంతోపాటు జనుంపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొ ల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్ ఆదివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు. అదేవిధంగా కోడేరు, జనుంపల్లి, పసుపుల, ఎత్తం గ్రామాల్లో ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని, పోలింగ్ కేంద్రాల్లో బూత్‌లెవల్ అధికారులు స్వీకరిస్తున్న దరఖాస్తులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ విజయ్‌కుమార్, ఆర్‌ఐ సురేందర్, జంబులయ్య పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

మంగనూర్‌లో బీఎల్‌వోలతో మాట్లాడుతున్న ఆర్డీవో

బిజినేపల్లి, నవంబర్ 24 : మండలంలోని మంగనూరు గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని ఆదివారం ఆర్డీవో సురేశ్ పరిశీలించారు. గ్రామంలో బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఓటర్ల మార్పులు, చేర్పులు, మరణించిన వారి తొలగింపు వంటి అంశాలను పరిశీలించారు. ఫామ్-6,7,8తోపాటు మృతి చెందిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించాలని సూచించారు. తుది నివేదికను గ్రామ పంచాయతీ వద్ద ఉంచాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీరాములు, ఆర్‌ఐ బాలరాజు, భగవంతు, ఖతాల్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

మార్చాలలో బీఎల్‌వోలతో మాట్లాడుతున్న ఆర్డీవో

కల్వకుర్తిరూరల్, నవంబర్ 24 : 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకొని వినియోగించుకోవాలని కల్వకుర్తి ఆర్డీవో శ్రీను కోరారు. మండలంలోని మార్చాలలోని పోలింగ్ కేంద్రాలను ఆదివారం కల్వకుర్తి ఆర్డీవో శ్రీను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కు కో సం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎలక్షన్ డీటీ అనిత, బీఎల్‌వోలు ఉన్నారు.

తిమ్మాజిపేటలో..

తిమ్మాజిపేట, నవంబర్ 24 : తిమ్మాజిపేట మండలంలో ఓటరు సమోదు కోసం నిర్వహించిన ప్రత్యేక ప్రచార దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ ఆర్డీవో సురేశ్ ఆదివారం పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. యువతీ, యువకుల నుంచి కొత్త ఓటరు కోసం తీసుకుంటున్న దరఖాస్తులను ఆయన పరిశీలించారు. శని, ఆదివారాల్లో మొత్తం 20 దరఖాస్తులు వచ్చినట్లు తాసీల్దార్ రామకృష్ణయ్య తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రవి పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలు

- బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రఘువర్ధన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న రఘువర్ధన్‌రెడ్డి

కోడేరు, నవంబర్ 24 : కార్యకర్తలే పార్టీకి పట్టు గొమ్మలని, కార్యకర్తలు లేనిదే ఏ పార్టీ మనుగడ కొనసాగదని బీఆర్ఎ స్ పార్టీ కార్యకర్తలు, నాయకులకు పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు దూరెడ్డి రఘువర్ధన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయ న ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఏ రాజకీయ పార్టీకైనా కార్యకర్తలుంటేనే పార్టీ మనుగడ కొంత కాలంపాటు కొనసాగుతుందన్నారు. బీఆర్‌ఎస్ కార్యకర్తలు 11 నెలలు గా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా పార్టీ కోసం అం కిత భావంతో పని చేస్తున్నందుకు ప్రతి ఒక్కరికీ పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సుమారు 11 మాసాలు గడుస్తున్నా నేటి వరకు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయలేదన్నారు. సా ధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలు మోసం చేశారని ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేయాలని సూచించారు. 11 నెలలకే ప్రజల నుం చి ప్రభుత్వంపై వ్యతిరేకత రావడంతో స్థానిక సంస్థలకు ఎ న్నికలు నిర్వహించకుండా భయపడుతున్నారని అవహేళన చేశారు. రానున్నది బీఆర్‌ఎస్ పార్టీ కాలమని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ తిరిగి తన ప్రభంజనాన్ని చాటుతుందని కార్యకర్తలు మనోధ్యైరంతో ముందుకు సాగాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చానా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజశేఖర్‌గౌడ్, నాయకులు శేఖర్‌యాదవ్, పర్వత్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బాలస్వామి, వెంకటస్వామి, ఆదిసోమనాథ్, కోడేరు గ్రామ అధ్యక్ష కార్యదర్శులు శ్రీశైలం, వెంకటస్వామి, మాజీ సర్పంచ్ శివారెడ్డి, మిద్దెరాజు, యాపచెట్టు లాలు, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Bijinepally Village కి చెందిన Adi Laxmi W/o M. Satyaiah, aged 54 years, Occ: Business, R/o H.No.2-18, Hanuman Nagar, Bijinepally Village & Mandal, Nagarkurnool Dist., Applicant / Borrower Mummadi Abhishek S/o M. Satyaiah, aged 24 years, Occ: Agriculture, R/o H.No.2-18, Hanuman Nagar, Bijinepally Village & Mandal, Nagar kurnool Dist., Co-applicant / Property holder నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు: All that the part and parcel of Dismantled house bearing No.2-28 an extent of 156 Sq.yards., equlvalent to 130.43 Sq.mts., situated within the limits of Bijinepally Village & Mandal, Nagarkurnool Dist.,
హద్దులు : East : House of Avusali Simhaiah, West: Grampanchayath Road North: House of M. Shanthamma, South: Gram Panchayath Road.

K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Jonnalaboguda Village కి చెందిన Aadi Dharmender S/o Aadi Ramprasad, aged 45 years, Occ: Agriculture, R/o H.No.1-34, Jonnalaboguda Village, Peddakothapally Mandal, Nagarkurnool Dist. Applicant / Borrower నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు: All that the part and parcel of of house open plot no.31 extent 359.09 Sq.yards, in Sy.No.124EE1/2, situated within the limits of Jonnalaboguda Village, Peddakothapally, Nagarkurnool Dist.
హద్దులు : East : 33 ft. road, West: Land of others, North: plot no.30, South: plot No.32, 33.

K. CHANDRA MOULI B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

SHRIRAM Finance **వాహనములు అమ్మబడును**

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	AP 21 TA-0090	MAHINDRA BOLERO MAXI TRUCK PLUS	2015
2	TS10EE-3869	LODGY 85 PS RXZ DIESEL 8 SEATER	2015

పై వాహనాలు తేది : 26-11-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

హౌస్ నెం.20-15/4/A/1, 1వ అంతస్తు, శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కాంప్లెక్స్, LIC ఆఫీస్ ప్రక్కన, నాగర్‌కర్నూల్ రోడ్, అచ్చంపేట -509375. నాగర్‌కర్నూల్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సెల్: 98483 21685

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE

★LUXURIOUS INDEPENDENT HOUSE FOR SALE AT YENUGONDA, G+1. 150 Sq.Yrds., Prime location, secure neighborhood, all the essential amenities located nearby. Price : 1 crore, Contact: 9966698792, 9505506523.

NT- MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఘనంగా ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలు


ప్రవీణ్‌కుమార్‌కు కేక్ తినిపిస్తున్న శ్రీనివాసులు

కల్వకుర్తి రూరల్, నవంబర్ 24 : కల్వకుర్తి పట్టణం మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు శ్రీనివాసులు గృహంలో ఆదివారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, రిటైర్డు ఐపీఎస్ అధికారి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి చిన్నారులకు తినిపించి చాక్లెట్లను పంపిణీ చేశారు. ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆయుఃరారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

నేడు రామాలయంలో శివపార్వతుల కల్యాణం

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 24 : జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల సీతారామచంద్రస్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి సోమవారం పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణోత్సవం ఈనెల 25న నిర్వహిస్తున్నట్లు రామాలయ ప్రధాన అర్చకుడు కందాడై వరద రాజన్ అయ్యంగార్ తెలిపారు. ఈ సందర్భంగా భక్తులతో సామూహిక విష్ణు సహస్ర నామపారాయణ పఠనం, సామూహిక దీపారాధనలు, కార్తీక ఆకాశదీపోత్సవం, అనంతరం ఆది దంపతులు శివ పార్వతుల కల్యాణోత్సవం వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తీర్థ ప్రసాదాలతోపాటు అల్పాహారం రామాలయ అన్నప్రసాద కమిటీ వారు అందజేస్తున్నారని తెలిపారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

కల్వకుర్తిరూరల్, నవంబర్ 24 : మహిళలు స్వయం సమృద్ధితో ఆర్థికంగా ఎదగాలని కల్వకుర్తి భగత్‌సింగ్ యూత్, హిందూవాహిని, ఆర్‌ఎస్‌ఎస్ సభ్యులు అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన భాగ్యమ్మ ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో భగత్ సింగ్ యూత్ ఓల్డ్ సిటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో రూ.15వేలతో పూలబండి ఏర్పాటు చేసి ఆమెకు అందించారు. కార్యక్రమంలో బాబిదేవ్, ఆంజనేయులు, గిరిధర్‌రెడ్డి, గురుస్వాములు, బృంగిశ్రీను, అరవింద్, సదానంద్‌గౌడ్, దుర్గాప్రసాద్, వివేకానంద, నర్సింహ, హరిప్రసాద్, వేణు తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్ నుంచి సోమశిలకు స్పెషల్ బస్సులు

కొల్లాపూర్ రూరల్, నవంబర్ 24 : కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజల కోసం ఈనెల 25వ తేదీన కొల్లాపూర్ నుంచి సోమశిల లలిత సోమేశ్వర స్వామి క్షేత్రానికి ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని కొల్లాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. భక్తులు అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు.

ఆత్మరక్షణకు తైక్వాండో శిక్షణ పొందాలి

- జెన్‌కో సీఈ రామసుబ్బారెడ్డి

తైక్వాండో క్రీడాకారులతో సీఈ రామసుబ్బారెడ్డి

దోమలపెంట, నవంబర్ 24 : ప్రతిఒక్కరూ ఆత్మరక్షణ కోసం తైక్వాండో శిక్షణ పొందాలని జెన్‌కో సీఈ రామసుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం అమ్రాబాద్ మండలం దోమలపెంటలో తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు టీజీ జెన్‌కో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ భూగర్భ జల విద్యుత్ కేంద్రం సీఈ రామసుబ్బారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోటీలో గెలుపొందిన వారికి గ్రేడింగ్ బెల్ట్‌లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈగలపెంట జెన్‌కో డీఏవీ స్కూల్ గ్రౌండ్‌లో తైక్వాండో శిక్షణ కేంద్రంలో చాలా మంది బాలబాలికలు శిక్షణ పొందడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, రవీంద్రకుమార్, మాస్టర్ శోభన్‌బాబు, సుభాష్, క్రీడాకారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వేను పూర్తి చేయాలి

- డీపీవో రామ్మోహన్

సర్వే వివరాలను పరిశీలిస్తున్న డీపీవో

బిజినేపల్లి, నవంబర్ 24: ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను వెంటనే పూర్తి చేయాలని డీపీవో రామ్మోహన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. గ్రామాల్లో ఇంకా మిగిలిపోయిన సమగ్ర కుటుంబ సర్వేను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. సర్వే విషయంలో సమయానికి పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని పేర్కొన్నారు. పూర్తయిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చాలని సూచించారు. అనంతరం కార్యాలయంలో సర్వేకు సంబంధించిన వివరాలు ఆన్‌లైన్ చేస్తున్న వాటిని పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్డీవో సురేశ్, ఎంపీడీవో ఖతాలప్ప, తాసీల్దార్ శ్రీరాములు, ఏఎస్‌వో గోపి, సిబ్బంది ఉన్నారు.

ఉద్యోగులకు సన్మానం

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి శివ

నాగర్‌కర్నూల్ రూరల్, నవంబర్ 24 : నాగర్‌కర్నూల్ పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో నూతన ఉద్యోగులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఎంఈఎఫ్ రాష్ట్ర నాయకుడు దేవరపాగ ప్రభాకర్ అధ్యక్షతన 2024లో డీఎస్సీలో, గ్రూప్-4లో, ఇతర శాఖల్లో కొత్తగా 30 మంది మాదిగ అభ్యర్థులు ఉద్యోగాలు సాధించిన సందర్భంగా వారిని శాలువా, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయ ఎంఈఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ నూతన ఉద్యోగులందరూ కృష్ణ మాదిగ ఉద్యమంలో జరిగే ఏబీసీడీ వర్గీకరణ ఉద్యమంలో పాల్గొని తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కొళ్ల శివమాదిగ మాట్లాడుతూ వివిధ శాఖల్లో పని చేసే మాదిగ ఉద్యోగులు అందరూ కృష్ణ మాదిగ పిలుపు మేరకు అంకిత భావంతో పని చేయాలని కోరారు. అదేవిధంగా మాదిగ సమాజ సేవలో కూడా తమ వంతు పాత్రను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఎఫ్ రాష్ట్ర కార్యదర్శి యాదయ్య, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్, దళిత నాయకులు వంకేశ్వరం నిరంజన్, డాక్టర్ రమేశ్‌చంద్ర, డాక్టర్ దశరథ్, లక్ష్మయ్య, బాలస్వామి, జీహెచ్‌ఎం కుర్మయ్య, పరశురాం, బాలలక్ష్మయ్య, కురుమర్తి, ప్రసాద్, లక్ష్మణ్, లక్ష్మీప్రసాద్, సుభాషిణి, నాగమణి, లలిత, మాదిగ ఉద్యోగులు పాల్గొన్నారు.

రేపు వట్టెంలో పుష్పయాగం

బిజినేపల్లి, నవంబర్ 24 : మండలంలోని వట్టెం అడ్డగట్టుపై వెలిసిన వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 26వ తేదీన పుష్పయాగం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన వ్యవస్థాపక సభ్యుడు ప్రతాప్‌రెడ్డి ఆదివారం ప్రకటనలో తెలిపారు. కార్తీక బహుళ ఏకాదశిని పురస్కరించుకొని పుష్పయాగాన్ని నిర్వహిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ప్రభుత్వ పథకాలపై కళాప్రదర్శన

ధారారంలో కళాప్రదర్శన నిర్వహిస్తున్న కళాకారులు

లింగాల, నవంబర్ 24 : మండలంలోని ధారారం, లింగాలలో ఆదివారం ప్రభుత్వ పథకాలపై భాస్కర్ కళా బృందం ఆధ్వర్యంలో కళాప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీల పథకాలను ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో కళాప్రదర్శన ద్వారా ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కళాకారులు జల్లి కృష్ణ, శివనాగులు, నరేందర్, శివయ్య, సిక్కిందర్, పార్వతమ్మ, అస్మా, రేణుక, శైలజ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

వెల్దండ, నవంబర్ 24 : మండలంలోని కొట్రలో శ్యాంపూరి కృష్ణయ్య రైతుకు చెందిన పాడి ఆవు విద్యుదాఘాతంతో మృతి ఆదివారం చెందింది. రైతు కృష్ణయ్య రోజూ మాదిరిగానే తన వ్యవసాయ పొలంలో పశువులను మేపుతున్నాడు. గడ్డి మేస్తూ వెళ్లిన ఆవు పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. ఆవు విలువ రూ.80వేలు ఉంటుందని, తనను ఆదుకోవాలని బాధిత రైతు కృష్ణయ్య వేడుకున్నాడు. మృతి చెందిన ఆవును పశువైద్య సిబ్బంది శ్రీను, విద్యుత్ సిబ్బంది బంగారి పరిశీలించారు.

మృతి చెందిన ఆవు